# Andhra Jyothi

## 25న 'వెటర్నరీ' పోస్టులకు రాత పరీక్ష

హైదరాబాద్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పశుసంవర్థక శాఖలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టుల భర్తీకి ఈ నెల 25న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. కంప్యూటర్ బేస్డ్ రిటెన్ టెస్టు విధానంలో పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది. అభ్యర్థులు హాల్‌టికెట్లు వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి పార్వతి సుబ్రమణ్యన్ సూచించారు. 808 మంది అభ్యర్థులకు హైదరాబాద్‌లో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సెప్టెంబరు 25న ఉదయం 10 నుంచి పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి గంటన్నర ముందే రావాలన్నారు.